# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 3,జూన్ 2026


## కోవ లక్ష్మి వ్యాఖ్యలు సరికావు

✻ ఎమ్మెల్సీ దండే విఠల్

...తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

....వివాదాల కంటే అభివృద్ధికే ప్రాధాన్యం

... సభ విజయంపై విఠల్ హర్షం



కాగజ్‌నగర్, జూన్ 2, ప్రభాతవార్త :

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ్మ చేసిన వ్యాఖ్యలు అనుచితమని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడలోని తన నివాసంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయడానికి వేలాది మంది ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలివచ్చారని, సభ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభలో తనకు మాట్లాడే అవకాశం కల్పించలేదంటూ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ్మ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని పేర్కొన్నారు. సమయాభావం కారణంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేకపోయామని, దీనిని రాజకీయ వివాదంగా మార్చడం తగదన్నారు. తప్పుడు ఆరోపణలు మానుకొని జిల్లా అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మి ్మని కోరారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక 2లో..

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ఆసిఫాబాద్, మే 2,ప్రభాతవార్త :

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ముందుగా కొట్నాక భీంరావ్ చిల్డ్రన్స్ పార్క్ లో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిత, ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మెల్యే లు కోవ లక్ష్మి ్మ, హరిషబాబు, ఎస్పీ నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మాట్, డేవిడ్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు ఆకాష్, అహ్మద్, డిఎఫ్ఓ బాలమణి, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిపై సందేశాన్ని అందజేశారు. కుమురం భీం జిల్లా ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, పారదర్శక పరిపాలన లక్ష ్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" రాష్ట్ర పరిపాలనలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ శాఖల పనితీరును క్రమం తప్పకుండా సమీక్షి స్తూ, ప్రజలకు అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా, వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, ప్రతి శాఖ తన పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు









వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు. ఈ 99 రోజుల కాలంలో పారిశుధ్యం, వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, తాగునీరు, ఉపాధి, సంక్షేమ పథకాలు వంటి అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించబడిందని వెల్లడించారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటికి సత్వర పరిష్కారాలు అందించే దిశగా పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని, ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ వారి అవసరాలకు అనుగుణంగా విధానాలు రూపొందించడం ద్వారా ప్రభుత్వం ప్రజా కేంద్రీకృత పాలనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కేవలం ఒక సమీక్షా కార్యక్రమం మాత్రమే కాదని, ఇది ప్రభుత్వ పనితీరును మరింత బాధ్యతాయుతంగా ఫలితాల ఆధారితంగా మార్చిన ఒక సుదీర్ఘ సంస్కరణ ప్రక్రియన్నారు. ఇదే సంకల్పంతో ప్రభుత్వం భవిష్యత్తులో కూడా ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు మరింత అంకితభావంతో ముందుకు సాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కకోటిగా వివరించారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో కూడా రాష్ట్ర అవతరణ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఏ ఎస్పీ చిత్తరంజన్, డి సి సి అధ్యక్షురాలు సుగుణ, నియోజకవర్గం ఇంచార్జ్ శ్యామ్ నాయక్, అబ్దుల్లా, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

✻ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాలరావు

నస్పూర్, జూన్ 2, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాలరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి మంచిర్యాల పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్యలతో కలిసి హాజరై హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి సందేశాన్ని అందించారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తుందని, రైతులు, మహిళల సంక్షేమాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్య, వైద్య రంగాల బలోపేతానికి కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యం కొరకు సకల సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మంజూరైన మోటారు సైకిళ్ళు, ల్యాప్ టాప్ లు, వీల్ చైర్లు ఇతరత్ర అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పుకొని ప్రభుత్వం పాలన చేస్తోంది...

✻ ఆదివాసి ఎమ్మెల్యేను అవమానించడం దారుణం సీఎం రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే ఫైర్....



ఆసిఫాబాద్ టౌన్, జూన్ 2, ప్రభాతవార్త : :ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పుకొని రాష్ట్ర ప్రభుత్వం పాలన చేస్తోందని ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సిఎం పర్యటనలో భాగంగా సభకు అధ్యక్షత వహించాల్సిన నన్నే మాట్లాడనివ్వకుండా అవమానించారన్నారు. ఒక ఆదివాసీ మహిళా ఎమ్మెల్యేపై ముఖ్యమంత్రి చూపిన ఈ వైఖరి అత్యంత బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సభ సాక్షి గా సమస్యలు లేవనెత్తితే ఏం జవాబు చెప్పాలో అర్థం కాకనే సీఎం తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తే అడ్డుకున్నారని, ఇది తనను మాత్రమే కాకుండా మొత్తం ఆదివాసీ సమాజాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. 2లో..

## ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పుకొని ప్రభుత్వం పాలన చేస్తోంది...

(మొదటిపేజి తరువాయి)

నేను ఆరు గ్యారెంటీల గురించి అడగడానికి వెళ్లలేదని, మా ప్రజల కష్టాలు చెప్పడానికి వెళ్లానని వెల్లడించారు. గుండి, లక్మాపూర్ బ్రిడ్జి, వట్టివాగు ప్రాజెక్టు, కేబీ ప్రాజెక్టు, మెడికల్ కాలేజీ, తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి గురించి సిఎం దృష్టికి తీసుకెళ్లేలా మాట్లాడాలని అనుకున్నానని, కానీ మాట్లాడనివ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీలో 116 పోస్టులు ఉంటే కేవలం 12 పోస్టులే భర్తీ చేశారని, 300 పడకల ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, గ్రామాల్లో తాగునీరు లేదని, ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, అటవీ శాఖ అనుమతుల పేరుతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఇవన్నీ చెప్పాలనుకుంటే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ప్రజాపాలన అంటున్నారు, ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. అసలు ఆ రాజ్యం ఎక్కడ ఉంది? అని నిలదీశారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కనీసం రూ.100 కోట్ల నిధులు ప్రకటిస్తారని ఆశించామని, కానీ సభ పెట్టి ప్రచారం చేసుకోవడం తప్ప జిల్లాకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. ప్రజాధనంతో భారీ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం పోరాడటం ఆపనని, జిల్లా సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా వెళ్తానన్నారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్,వైస్ చైర్మన్ అహ్మద్, సింగల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, సర్పంచ్ పోచయ్య, కౌన్సిలర్లు బాలకృష్ణ, నాగుబాయ్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, టౌన్ అధ్యక్షుడు హైమద్, నాయకులు ని సార్ ,అశోక్ ,సాయి, కాసిం, రవి, రాజ్ కుమార్ , అన్సార్, నారాయణ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో సభలు నిర్వహించాలి.....

**ఆసిఫాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :**

పజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీ వార్డులలో సభలు నిర్వహించి సంబంధిత మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డిజిపి సివి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పిలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ లో నిర్వహించే సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించాలని, పర్యావరణం, అటవీ శాఖలపై చర్చించాలని, యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పనిచేసి వేగవంతం చేయాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తరలింపు చేపట్టాలని, భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల జలమయంమై ఇండ్లలోనికి నీరు చేరినట్లయితే నిరాశ్రయులకు వెంటనే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించాలని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్పి నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, ఆసిఫాబాద్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో 4 రోజులపాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వర్షాలు కురిసే సమయంలో నీరు నిలవ ఉండే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని, అదనగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 4 రోజులపాటు నిర్వహించే గ్రామ సభలు, వార్డు సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని సభలలో వివరించాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీఎం గేటు ముందు 14 రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**కాగజ్‌నగర్ రూరల్, జూన్ 2, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు గేటు ముందు ఈరోజు సిర్పూర్ పేపర్ మిల్లు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 14 రోజులుగా చేరుకున్నాయి. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం స్పందించి యజమాన్యం తో ఒప్పించి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేలా చేయాలని ముఖ్యమంత్రి ,సంబంధిత లేబర్ మంత్రి స్పందించాలని స్థానిక నాయకులు కార్మిక చట్టాలకు లోబడి యజమాన్యంతో మాట్లాడి కార్మికుల హక్కుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని జేఏసీ నాయకులు అన్నారు. 14వ రోజు దీక్షలో ది .వెంకటేష్, గోలెం వెంకటేష్, గోగర్ల రాములు ,ఏకే సింగ్, మోర్లే నానాజీ, చిట్టవేణి రాజేష్, యాదవ్‌లు దీక్షలో కూర్చున్నారు. వల్లాల సుభాష్, ఈర్ల సతీష్, కలికోట రమణయ్య, సిహెచ్ రమేష్ బాబు దీక్షలకు సంఘీభావం తెలిపారు. రిలే నిరాహార దీక్ష శిబిరానికి బీఆర్ఎస్ పార్టీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాలతో బీఆర్ఎస్ పట్టణ నాయకులు అయకురాళ్ళు ,మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్,తాండ్ర వరలక్ష్మి ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు సిహెచ్ కమల, బీఆర్ఎస్ మహిళ మోర్చ అసెంబ్లీ కో కన్వీనర్ 5 వ వార్డు కౌన్సిలర్ పోషం, తన్నీరు పోచం, షేక్ నాజీమ్, బండి వాసు, తాండ్ర నవీన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం ప్రకటించి దీక్షలో పాల్గొన్నారు.



## కోవ లక్ష్మి వ్యాఖ్యలు సరికావు

(మొదటిపేజి తరువాయి)

శ్రద్ధ ఉందని, ఇటీవల జిల్లాలో రూ.112 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కట్టుబడి ఉందన్నారు.సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా, మాజీ చైర్మన్ దస్తగిరి, కౌన్సిలర్లు ఎమ్మాజీ శారద సంతోష్, కచ్చకాయల జ్యోతి, వసీం మున్నీసా, కావేటి విజయ్, దుర్గం సూరజ్, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్‌రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లాడి రాజు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**తాండూర్, జూన్ 2, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహాలను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో దివాకర్, మాజీ ఎంపీపీ శంకర్, ఉప సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు ఎండి ఇసా, వార్డు సభ్యులు విష్ణు కళ్యాణ్, సింగరావు శ్రీధర్, ఎండి జుబేర్, పుల్గం శ్రీకాంత్, అశోక్, నాయకులు ఎండి ఈసా, అరుణ్, పెద్దబోయిన రాజేశం, కంపెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తాండూర్ జూన్ 2, ప్రభాతవార్త :**



అంగన్వాడి కేంద్రాలలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాదారం త్రీ ఇంక్లైన్ సర్పంచ్ చందనాల రవికుమార్, ఎంఈఓ శ్రీనివాస్ కోరారు. మంగళవారం మాదారం త్రీ ఇంక్లైన్ లో అమ్మ మాట అంగన్వాడి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యాబోధన అందుతుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. బడిబాట కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విద్యాసాగర్, అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటి చైర్మన్ గంధం లక్ష్మి ్మ, అంగన్వాడీ టీచర్లు సువర్ణ, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**కెరిమెరి జూన్ 2 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే



నెరవేర్చాలని సిఐటియు మండల అధ్యక్షుడు సంతోష్ అన్నారు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అంజత్ పాషా వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేయాలి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని నెలకు 26 వేల జీతం పెంచాలని యూనిఫార్మ్లు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు దీనిలో గడ్డల వెంకటేష్ పోర్ల స్వామి కూటికెల నగేష్ మల్లేష్ వెంకటేష్ శ్రీనివాస్ వాగ్మారే గోపినాథ్ పాల్గొన్నారు

## పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి సన్మానం

**భైంసా, జూన్ 02, (ప్రభాతవార్త):**
ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డిని పీఆర్‌టీయూ టీఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు టి. నరేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి బి.వి. రమణారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైన హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు, ఇన్ సర్వీస్ టెట్, ప్రమోషన్లు, బదిలీలపై ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెన్షనర్ల బకాయిలు ఆగస్టు నాటికి, సర్వీస్ టీచర్ల బకాయిలు అక్టోబర్ నాటికి విడతల వారీగా మంజూరవుతాయని తెలిపారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నోటిఫికేషన్, డిప్యూటీ ఈఓ పోస్టుల నియామక నోటిఫికేషన్ త్వరలో విడుదలయ్యేలా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించామని చెప్పారు. ఉపాధ్యాయులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘ బాధ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేయించిన తహసీల్దార్, ఎంపీడీవో

**సారంగాపూర్, జూన్ 02, (ప్రభాతవార్త):**
సారంగాపూర్ మండలంలోని దేవితండాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ విజయ్ కాంత్ రావు, ఎంపీడీవో లక్ష్మీకాంత్ ప్రత్యేకంగా హాజరై లబ్ధిదారులను దగ్గరుండి గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇల్లు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజల సొంతింటి కలలను నెరవేర్చడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ లలితాబాయి, ఉపసర్పంచ్, మండల నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.



## జీన్నింగ్ ఫ్యాక్టరీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**భైంసా, జూన్ 02, (ప్రభాతవార్త):**
భైంసా పట్టణంలోని భైంసా జీన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నాయకుడు మోహనరావు పటేల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా మోహనరావు పటేల్ మాట్లాడుతూ 1200 మంది అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలంగాణ సాధించుకొని 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్నామని చెప్పారు. అయితే గత, ప్రస్తుత ప్రభుత్వాల వైఫల్యాల వల్ల, సరైన పాలన అందక రాష్ట్రం అప్పుల కుప్పగా మారి ప్రజలకు శాపంగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాల పేరుతో ఎన్నో హామీలు ఇచ్చాయని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 2 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పినప్పటికీ నిరుద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. యువతకు ఉద్యోగం, రైతుకు భరోసా, పేదలకు సంక్షేమం అందినప్పుడే తెలంగాణ ఉద్యమ లక్ష్యాలు పూర్తిగా నెరవేరుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సారంగాపూర్, జూన్ 02, (ప్రభాతవార్త):**
సారంగాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం తమ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో తహసీల్దార్ విజయ్ కాంత్ రావు, ఎంపీడీవో లక్ష్మీకాంత్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని కుల సంఘాలు, యువకులు, విద్యావంతులు, మేధావి వర్గం ఐక్యంగా ఉండి పోరాటాన్ని కొనసాగించాయని కొనియాడారు. అందరి కృషి వల్లే తెలంగాణ ఆవిర్భావ కల నిజమైందని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాల సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**దిలావర్‌పూర్, జూన్ 02, (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దిలావర్‌పూర్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ చిన్నారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన పోరాటంలో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకమన్నారు. రాష్ట్ర సాధన అసాధ్యమని హేళన చేసినా, మొక్కవోని దీక్షతో తెలంగాణను సాధించి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. ఈ వేడుకల సందర్భంగా దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు చిట్టి లక్ష్మణ్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. మండల కన్వీనర్ చిన్నారెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చిట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాల విధానాల వల్ల తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్ర సమగ్ర ప్రగతి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందనే నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ అశోక్, కొప్పుల శ్రీనివాస్, తోడిశెట్టి సుధన్, మాజీ సర్పంచ్ రాజు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**నర్సాపూర్ (జి), జూన్ 02, (ప్రభాతవార్త):**



నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పుష్పలత, ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్ జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల సుదీర్ఘ పోరాటాలు, అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. అనంతరం కార్యాలయాల ఆవరణల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నర్సాపూర్ మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు

**బజార్‌హత్నూర్, జూన్ 02, (ప్రభాతవార్త):**
బజార్‌హత్నూర్ మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పరచ సాయన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే, బీఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు డి. చంద్రశేఖర్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, కార్యకర్తలకు, ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొంగర్ల శారదా రాజన్న, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**సారంగాపూర్, జూన్ 02, (ప్రభాతవార్త):**
సారంగాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత్ రాష్ట్ర సమితి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల కన్వీనర్ దేవి శంకర్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేసీఆర్ తెలంగాణ సాధన కోసం టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి, 2000 సంవత్సరం నుండి 2014 వరకు ఉద్యమాన్ని దశలవారీగా ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. తెలంగాణ ఇస్తామంటూ కాలయాపన చేసిన నాటి పాలకులకు తగిన బుద్ధి చెప్పేలా కేసీఆర్ ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని కొనియాడారు. సకల జనుల సమ్మెతో పాటు ఎందరో తెలంగాణ ఉద్యమకారుల సుదీర్ఘ పోరాటాలు, కఠోర శ్రమ ఫలితంగానే చివరకు 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణను సాధించిన ఘనత పూర్తిగా కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొల్లోడి భోజ రెడ్డి, సింగం లక్ష్మీనారాయణ గౌడ్, దత్తురామ్, రామ్ సింగ్ తండా సంపంగి, గంగన్న, లక్ష్మణ్, వంగ చంద్రశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, గట్టు గంగాధర్, కంకట ప్రేమ్ సింగ్, శ్రీధర్ యాకర్ పెల్లి తదితరులు పాల్గొన్నారు.



**భైంసా, జూన్ 02, (ప్రభాతవార్త):**



భైంసా మండలంలోని దేగాం గ్రామ పంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సిరం సుష్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలి
## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, జూన్ 02, (ప్రభాతవార్త):**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం



దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్, రేవోజీపేట్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. తనిఖీల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసీల్దార్ యాదవ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రగతి పథంలో ముందుకు సాగాలి

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పిలుపు

**మంచిర్యాల, జూన్ 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని న్యాయస్థాన ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.వీరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్లలో అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ న్యాయ వ్యవస్థ ప్రజలకు సత్వర, సమాన న్యాయం అందించేందుకు కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో, సూర్యకాంత్, జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏ,రాజగోపాల్, న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ గీతాలాపనతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.



# తెలంగాణ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలి

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, జూన్ 2, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ జెండాలు రెపరెపలాడుతుండగా, పార్టీ శ్రేణులు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# అమరవీరుల త్యాగ ఫలమే తెలంగాణ.... కమిషనర్ రాజలింగు

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**మందమర్రి, జూన్ 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది ఎందరో అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి, ప్రజల చిరకాల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని, ప్రజా సంక్షేమం, విద్య, వైద్యం, పారిశుద్ధం, మౌలిక వసతుల కల్పన తదితర రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలుసుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# అమరవీరుల త్యాగాలకు నివాళిగా తెలంగాణ అవతరణ వేడుకలు

## మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ

**మందమర్రి, జూన్ 02, ప్రభాతవార్త**



మందమర్రి ఏరియాలో 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, తెలంగాణ తల్లి మరియు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించారు. అనంతరం వివిధ ప్రదేశాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ, స్టాళ్ల ప్రారంభం నిర్వహించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో కేక్ కట్ చేసి రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని పేర్కొన్నారు.ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో, చీకట్లను చీల్చి వెలుగులు నింపడంలో తెలంగాణ కామధేనువు సింగరేణి సంస్థ మరియు ఉద్యోగుల శ్రమ వెలకట్టలేనిదని, అదే సంకల్పంతో రాష్ట్రాభివృద్ధిలో మనమంతా భాగస్వామ్యులం కావాలని, రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని, అందరం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతి ప్రదానం, ఉత్తమ ఉద్యోగుల సన్మానం జరగనుంది. ఈ కార్యక్రమాల్లో అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఎస్ ఓ టు జీఎం జి ఎల్ ప్రసాద్,ఏఐటీయూసీ మందమర్రి, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓ ఏఐ అధ్యక్షులు రమేష్, కేకే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదిర్, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం), బాలాజీ భగవతి జ, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, ఏఐటీయూసీ రామకృష్ణ పూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న కాంగ్రెస్ శ్రేణులు

## సంజయ్ గాంధీ విగ్రహం వద్ద జాతీయ పతాకావిష్కరణ

**మందమర్రి, జూన్ 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని సంజయ్ గాంధీ విగ్రహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముందు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం అనేది వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల బలిదానాలు, ప్రజల చిరకాల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఒక్కరి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో కేసులు ఎదుర్కొని, జైలు జీవితం గడిపిన ఉద్యమ నాయకులను ప్రత్యేకంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి పోరాట స్ఫూర్తిని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వారి పాత్ర ఎంతో గొప్పదని, భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ సభ్యులు, సోషల్ మీడియా వారియర్స్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**వేమనపల్లి, జూన్ 02, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వేమనపల్లి మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సాయికృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కుమారస్వామి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి వీరన్న, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, ఎంఈవో బొబ్బాల శ్రీధర్ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఏట రవికుమార్, బీఆర్ఎస్ నాయకులు తమ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ ఉద్యమ వీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**నస్పూర్, జూన్ 2, ప్రభాతవార్త**

సమాజంలో గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంగళవారం నార్కోటిక్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో కలిసి శ్రీరాంపూర్ బస్ స్టాండ్, ఆటో స్టాండ్, పార్కింగ్ స్థలాలు, సమీప హోటళ్లు, పాన్ షాపుల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రయాణికుల సామాను, అనుమానాస్పద ప్రాంతాలను నార్కోటిక్ డాగ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు అందించి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, నార్కోటిక్ సిబ్బంది పాల్గొన్నారు.